# <u>వేడుకుందామా</u>

**రచన:** శ్రీ తాళ్లపాక అన్నమాచార్య **రాగం:** జంజూతి
**తాళం:** ఏక తాళం **క్రియలు:** 4

**<u>పల్లవి:</u>** వేడుకుందామా వేడుకుందామా
వేడుకుందామా వేంకటగిరి
వేంకటేశ్వరుని వేడుకుందామా ||

**<u>చరణం-1:</u>** ఆమటి మొక్కులవాడే ఆది దేవుడే |
వాడు తోమని పల్యాలవాడే దురిత దూరుడే ||
|| వేడుకుందామా ||

**<u>చరణం-2:</u>** వడ్డీకాసులవాడే వనజనాభుడే |
పుట్టు గొడ్రాళ్లకు బిడ్డలిచ్చే గోవిందుడే ||
|| వేడుకుందామా ||

**<u>చరణం-3:</u>** ఎలమి కోరిన వరాలిచ్చే దేవుడే |
వాడు అలమేల్మంగ వేంకటాద్రినాధుడే ||
|| వేడుకుందామా ||